ANN తెలుగు
Follow: @ANNTELUGU
10-06-2026
# మహా పత్రిక
బుధవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 161 పేజీలు-08 వెల-రూ.1
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## జర్నలిస్ట్ కిషోర్ రెడ్డికి జగన్ ఫోన్

### యోగక్షేమాలపై ఆరా

**అమరావతి, మహా :** ఏఎన్ఎన్ ఏపీ స్టేట్ ఇన్ ఛార్జి, ఏపీ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు యరమల కిషోర్ రెడ్డితో మంగళవారం మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. ఇటీవల కాలంలో కిషోర్ ప్రమాదానికి గురికాగా, పరిస్థితిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం కు చెందిన కిషోర్ తనయుడు యరమల సాయి దిలీప్ కుమార్ రెడ్డి వివరించారు. ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో కలవగా, వెంటనే వీడియో కాల్ లో మాట్లాడిన జగన్, తనను కలవాలని సూచించారు. తాను అండగా ఉంటానని భరోసానిచ్చారు.

**టాప్ న్యూస్**



### దేశ ద్రోహులకు భారతదేశం ధర్మశాల కాదు

యోగి ఆదిత్యనాథ్

03



### సాదాబైనామా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

మంత్రి పొంగులేటి

03



### సన్నీ లియోన్‌కు షాక్

- రూ. 2,400 కోట్ల కుంభకోణంలో సీఐడీ నోటీసులు

02



## మీనాక్షిపై కుట్ర

### ఢిల్లీలోని ఈసీ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత

కాంగ్రెస్ అగ్రనేతలను గేటుబయటే అడ్డుకున్న ఈసీ భద్రతాసిబ్బంది

**అక్కడే రాత్రి బైఠాయించిన కేసీ వేణుగోపాల్, జైరాంరమేష్, భూపేష్ భగల్, సచిన్ పైలట్**

అపుడు.. ఓట్ చోరీ.. ఇపుడు సీట్ చోరీ సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

ఈసీ, కేంద్రప్రభుత్వ తీరుపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రుల ధ్వజం



### రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ

**హైదరాబాద్, మహా :** అధికారాన్ని అడ్డం పెట్టుకొని అవినీతి సామ్రాజ్యాలను నిర్మించే తిమింగలాలపై తెలంగాణ అవినీతి నిరోధక శాఖ మరోసారి ఉక్కుపాదం మోపింది. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ ఇంజినీర్ఇన్‌చీఫ్ మోహన్ నాయక్ లక్ష్యంగా మంగళవారం తెల్లవారుజాము నుంచే ఏసీబీ అధికారులు చేపట్టిన ముమ్మర సోదాలు రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించాయి. ఆయన ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే పక్కా సమాచారం, వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా రంగంలోకి దిగిన ఏసీబీ బలగాలు.. మోహన్ నాయక్ నిర్మించిన అక్రమ ఆస్తుల కోటల పునాదులను కదిలించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ ప్రభుత్వ అధికారి వెనకేసిన అక్రమాస్తుల విలువ ప్రభుత్వ మార్కెట్ ధరల ప్రకారం రూ.100 కోట్లకు పైగానే ఉంటుందని తేలింది. నేటి కాలంలో అవినీతి అధికారులకు రూ.100 కోట్లు అనేది ఒక ఎంట్రీ లెవెల్ ప్యాకేజీ గా మారిపోయిందా అనేలా ఈ దాడుల సరళి సాగింది. హైదరాబాద్ మాధాపూర్‌లోని ఆయన


## మోహన్ నాయక్ @ రూ. 200 కోట్లు

### ఈ ఈఎన్ సీ అవినీతిలో చరిత్ర సృష్టించారు



- ఆర్ అండ్ బీ ఈఎన్ సీ మోహన్ నాయక్ ఆస్తులపై ఏసీబీ దాడులు
- ఏక కాలంలో 11 చోట్ల సోదాలు
- అక్రమాస్తులపై పక్కా ఆధారాలతో దాడులు చేసిన అధికారులు

02





### పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో నిరసనలు

02

- అల్లర్లలో 30 మందికిపైగా మృతి

### మరోసారి రెచ్చిపోయిన నేపాలీ గ్యాంగ్

02

- భాగ్యనగరంలో నేపాలీ ముఠా కలకలం
- గచ్చిబౌలి విల్లాలో భారీ దోపిడీ
- కిలో బంగారం, వజ్రాల చోరీ



### మీనాక్షి నామినేషన్ తిరస్కరణ వెనుక కాంగ్రెస్ నేతల హస్తం

- బీజేపీ మంత్రి కైలాశ్ సంచలన వ్యాఖ్యలు

02



### హైదరాబాద్ లో భారీ వర్షానికి ఇద్దరు బలి

03

- కరెంట్ తీగలు తెగిపడి..

## రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు



### రైతన్నకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

ఇప్పటివరకు 75 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ.

02

సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష.

### మా అక్కలు పెట్టిన వాతలతో..

## కొందరు ఫామ్ హౌజ్‌లో పడుకున్నారు

- కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తాం
- బస్సుల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి
- జోరువర్షంలో.. కార్యక్రమానికి వచ్చిన సీఎం

02



### నేడు ఆదిలాబాద్‌కు డీజీపీ

- పలు ప్రారంభోత్సవాలు
- తోషం లో గ్రామ సభకు హాజరు

02





# మరోసారి రెచ్చిపోయిన నేపాలీ గ్యాంగ్

- భాగ్యనగరంలో నేపాలీ ముఠా కలకలం
- గచ్చిబౌలి విల్లాలో భారీ దోపిడీ
- కిలో బంగారం, వజ్రాల చోరీ

**హైదరాబాద్, మహా** : హైదరాబాద్ నగరంలో నేపాలీ ముఠా మరోసారి రెచ్చిపోయింది. నమ్మకంగా ఇళ్లల్లో చేరి సమయం చూసి యజమానుల ఆస్తులను దోచుకెళ్లే నేపాలీ గ్యాంగ్.. ఈసారి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక భారీ చోరీకి పాల్పడింది. గచ్చిబౌలిలోని హిల్ రిడ్జ్ విల్లాస్‌లో నివాసం ఉంటున్న ఒక ప్రముఖ వ్యాపారవేత్త ఇంట్లో ఈ దొంగతనం వెలుగు చూసింది. బాధితుడి ఇంట్లో నుంచి కిలో బరువున్న బంగారు ఆభరణాలు, అత్యంత విలువైన వజ్రాలను ఈ ముఠా అపహరించుకుపోయింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం ఈ విల్లాలో నివాసముంటున్న వ్యాపారవేత్త నెల రోజుల క్రితమే నేపాల్ దేశానికి చెందిన దంపతులను ఇంట్లో వివిధ పనుల నిమిత్తం పనిలో పెట్టుకున్నారు. కొద్దిరోజుల క్రితం వ్యాపారవేత్త తన కుటుంబంతో కలిసి వ్యక్తిగత పనిమీద ముంబై నగరానికి వెళ్లారు. ఇదే సమయం కోసం ఎదురుచూస్తున్న నేపాలీ దంపతులు తమ ప్లాన్ అమలు చేశారు. ఆదివారం రోజున యజమాని కుటుంబం ముంబై నుంచి తిరిగి హైదరాబాద్‌లోని తమ నివాసానికి చేరుకుంది. వారు వచ్చేసరికి ఇంట్లో పనిమనుషులుగా ఉన్న నేపాలీ దంపతులు ఎక్కడా కనిపించలేదు. ఇంటి ప్రధాన ద్వారం తలుపులు గానీ, తాళాలు గానీ పగలగొట్టినట్లు ఎలాంటి ఆనవాళ్లు లేకపోవడంతో.. యజమాని మొదట పెద్దగా అనుమానించలేదు. తమకు చెప్పకుండానే వారు పని మానేసి వెళ్లిపోయి ఉంటారని భావించారు. అయితే ఆ తర్వాత ఇంట్లోకి వెళ్లి పూజ గదిని పరిశీలించగా అక్కడ విగ్రహానికి ఉన్న బంగారు గొలుసు మాయమైనట్లు గుర్తించారు. దాంతో అనుమానం వచ్చి బెడ్‌రూమ్‌లోని లాకర్లను తనిఖీ చేయగా అందులో దాచిన కిలో బంగారం, వజ్రాభరణాలు కనిపించకుండా పోయాయి. ముందే తయారుచేసుకున్న డూప్లికేట్ కీస్ సహాయంతో లాకర్లు తెరిచి ఈ దోపిడీకి పాల్పడినట్లు గుర్తించారు. బాధితుడు వెంటనే గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సాయంతో ఆధారాలు సేకరించారు. ప్రత్యేక దర్యాప్తు బృందాలు విల్లా పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో నేపాలీ ముఠాల నేరచరిత్ర కొత్తదేమీ కాదు. గతంలో కూడా ఇటువంటి తరహా ఘోర ఘాతుకానికి వీరు పాల్పడ్డారు. కొద్ది రోజుల క్రితం రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్యను ఇదే తరహా నేపాలీ గ్యాంగ్ అత్యంత క్రూరంగా హతమార్చి దోపిడీకి ఒడిగట్టింది. ఇంట్లో నమ్మకంగా వంటమనిషిగా ఇతర పనుల కోసం చేరిన నేపాలీ వ్యక్తులు.. ఇంట్లో ఒంటరిగా ఉన్న సదరు ఐపీఎస్ భార్యపై దాడి చేసి ప్రాణాలు తీశారు. అనంతరం ఇంట్లోని నగదు, నగలతో నేపాల్ సరిహద్దులకు పారిపోయారు. ఈ తరహా ముఠాలు దొంగతనం చేసిన వెంటనే నేపాల్ దేశానికి పారిపోతుండటంతో వీరిని పట్టుకోవడం పోలీసులకు సవాల్‌గా మారుతోంది. అందువల్ల ఇళ్లల్లో నేపాలీ పనిమనుషులను పెట్టుకునేటప్పుడు వారి పూర్తి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మీనాక్షిపై కుట్ర



( మొదటి పేజీ తరువాయి )
ప్రధాన నివాసంతో పాటు, మియాపూర్ పరిసర ప్రాంతాలు, నిజామాబాద్ జిల్లా సహా తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 11 విభిన్న ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. మోహన్ నాయక్‌కు సంబంధించిన కార్యాలయాలు, ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, అత్యంత ఆప్తుల ఇళ్లలోనూ తనిఖీలు ముమ్మరంగా సాగాయి.

ఈ సోదాల్లో లభించిన అవినీతి సంపదను చూసి దర్యాప్తు అధికారులే విస్తుపోయారు. ఇటీవలి కాలంలో జరుగుతున్న ప్రతి ఏసీబీ దాడిలోనూ సాధారణంగా కనిపించే భారీ నగదు, కిలోల కొద్దీ బంగారం, విలాసవంతమైన ఫార్మ్‌హౌస్‌లు, విలువైన ల్యాండ్ డాక్యుమెంట్లు, సీక్రెట్ లాకర్ల పర్వం ఇక్కడా పునరావృతమైంది. ప్రాథమిక సమాచారం ప్రకారం సుమారు రూ.65 లక్షల నగదు, 2.5 కేజీల బంగారం, ఖరీదైన లగ్జరీ కార్లు, బినామీల పేరిట ఉన్న ఇళ్లు, స్థలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు వివిధ బ్యాంకు ఖాతాల వివరాలు, లాకర్ల కీలు, విదేశీ పెట్టుబడులకు సంబంధించిన కొన్ని అనుమానాస్పద డైరీలు, సేల్ డీడ్లను ఏసీబీ క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. రోడ్లు, భవనాల శాఖలో అత్యంత ఉన్నత పొజిషన్‌లో ఉన్న మోహన్ నాయక్‌పై గత కొంతకాలంగా కాంట్రాక్టర్ల నుండి భారీగా కమీషన్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. రాష్ట్రంలో జరిగే రహదారుల నిర్మాణం, ప్రభుత్వ భవనాల టెండర్ల కేటాయింపుల్లో నిబంధనలను పూర్తిగా పక్కనబెట్టి, కొన్ని నిర్దిష్ట ప్రైవేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ ఆయన ఈ అక్రమ సామ్రాజ్యాన్ని నిర్మించినట్లు తెలుస్తోంది. ప్రాజెక్టుల అప్రూవల్స్, కాంట్రాక్ట్ ఎగ్జిక్యూషన్లలో ఆయనకున్న అపరిమితమైన అధికారమే ఈ స్థాయి అవినీతికి మార్గం సుగమం చేసిందని దర్యాప్తులో ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఒక ప్రభుత్వ ఉన్నతాధికారి ఇంత పెద్ద ఎత్తున ప్రజాధనాన్ని లూటీ చేసి ఆస్తులు కూడబెట్టడం వెనుక ఎవరెవరి హస్తం ఉందనే కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది. పట్టుబడిన ఆస్తుల లెక్కలు, ల్యాండ్ డాక్యుమెంట్ల విలువలు మార్కెట్ రేటు ప్రకారం చూస్తే వందల కోట్లలోనే తేలే అవకాశం ఉండటంతో.. పూర్తి వివరాలను క్రోడీకరించి, సమగ్ర నివేదికను రూపొందించడానికి మరింత సమయం పడుతుందని ఏసీబీ ఉన్నతాధికారులు వెల్లడించారు




# సన్నీ లియోన్‌కు షాక్

- రూ. 2,400 కోట్ల కుంభకోణంలో సీఐడీ నోటీసులు

**ఢిల్లీ, మహా :** కర్ణాటక కేంద్రంగా సాగిన ఈ వందల కోట్ల మాయాజాలంలో సీఐడీ సన్నీలియోన్ కు నోటీసులిచ్చింది. కర్ణాటకకు చెందిన శివమ్ అసోసియేట్స్ అనే సంస్థ అధిక వడ్డీలు, ఆకర్షణీయమైన పథకాల పేరుతో అమాయక ప్రజలకు గాలం వేసింది. నమ్మకాన్ని పెట్టుబడిగా మలచుకుని ఏకంగా రూ.2,400 కోట్ల మేర అక్రమ డిపాజిట్లు సేకరించి, దారుణంగా మోసం చేసింది. ఈ భారీ మోసానికి సూత్రధారి, సంస్థ అధినేత శివానంద నీలణ్ణవర్. అడ్డదారిలో సంపాదించిన ఈ అపారమైన నల్లధనాన్ని అతడు సినీ రంగం వైపు మళ్లించినట్లు స్పష్టమవుతోంది. తన అక్రమ సామ్రాజ్యానికి వెండితెర గ్లామర్‌ను అద్దే ప్రయత్నంలో భాగంగా 2023లో 'ఛాంపియన్' అనే చిత్రాన్ని నిర్మించాడు. ఈ సినిమా ద్వారానే సన్నీ లియోన్ ఈ వివాదంలోకి ప్రవేశించింది. ఛాంపియన్ సినిమాలో ఒక ప్రత్యేక గీతంలో (ఐటెం సాంగ్) నర్తించేందుకు సన్నీ లియోన్‌ను సంప్రదించిన శివానంద.. ఆమెకు పారితోషికంగా ఏకంగా కోటి రూపాయలు చెల్లించినట్లు సీఐడీ అధికారుల దర్యాప్తులో, బ్యాంక్ లావాదేవీల రికార్డుల ద్వారా బట్టబయలైంది. సన్నీ లియోన్‌కు చెల్లించిన ఆ భారీ పారితోషికం.. సామాన్య ప్రజల నుంచి వసూలు చేసిన అక్రమ సొమ్ము నుంచే ఇచ్చారా? అనే కీలక కోణంలో ఇప్పుడు దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ ఆర్థిక లావాదేవీల వ్యవహారంపై పూర్తి స్థాయి వివరణ ఇవ్వాలంటూ కర్ణాటక సీఐడీ అధికారులు ఆమెకు అధికారికంగా నోటీసులు జారీ చేశారు. బ్యాంకు ఖాతాల వివరాలతో సహా విచారణకు సహకరించాలని అందులో పేర్కొన్నట్లు సమాచారం. సప్తమీ గౌడ, వశిష్ఠ సింహ, రాగిణి ద్వివేదిలకు కూడా నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేశారు. వీరందరూ ఆ ఉత్సవానికి ఎలా హాజరయ్యారు? వారికి అందిన పారితోషికం ఎంత? తదితర వివరాలను రాబట్టేందుకు విచారణాధికారులు సన్నద్ధమవుతున్నారు.

# మోహన్ నాయక్ @రూ. 200 కోట్లు



**హైదరాబాద్, మహా :** అధికారాన్ని అడ్డం పెట్టుకొని అవినీతి సామ్రాజ్యాలను నిర్మించే తిమింగలాలపై తెలంగాణ అవినీతి నిరోధక శాఖ మరోసారి ఉక్కుపాదం మోపింది. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ ఇంజినీర్‌ఇన్‌చీఫ్ మోహన్ నాయక్ లక్ష్యంగా మంగళవారం తెల్లవారుజాము నుంచే ఏసీబీ అధికారులు చేపట్టిన ముమ్మర సోదాలు రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించాయి. ఆయన ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే పక్కా సమాచారం, వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా రంగంలోకి దిగిన ఏసీబీ బలగాలు.. మోహన్ నాయక్ నిర్మించిన అక్రమ ఆస్తుల కోటల పునాదులను కదిలించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ ప్రభుత్వ అధికారి వెనకేసిన అక్రమాస్తుల విలువ ప్రభుత్వ మార్కెట్ ధరల ప్రకారం రూ.100 కోట్లకు పైగానే ఉంటుందని తేలింది. నేటి కాలంలో అవినీతి అధికారులకు రూ.100 కోట్లు అనేది ఒక ఎంట్రీ లెవెల్ ప్యాకేజీ గా మారిపోయిందా అనేలా ఈ దాడుల సరళి సాగింది. హైదరాబాద్ మాధాపూర్‌లోని ఆయన ప్రధాన నివాసంతో పాటు, మియాపూర్ పరిసర ప్రాంతాలు, నిజామాబాద్ జిల్లా సహా తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 11 విభిన్న ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. మోహన్ నాయక్‌కు సంబంధించిన కార్యాలయాలు, ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, అత్యంత ఆప్తుల ఇళ్లలోనూ తనిఖీలు ముమ్మరంగా సాగాయి.

ఈ సోదాల్లో లభించిన అవినీతి సంపదను చూసి దర్యాప్తు అధికారులే విస్తుపోయారు. ఇటీవలి కాలంలో జరుగుతున్న ప్రతి ఏసీబీ దాడిలోనూ సాధారణంగా కనిపించే భారీ నగదు, కిలోల కొద్దీ బంగారం, విలాసవంతమైన ఫార్మ్‌హౌస్‌లు, విలువైన ల్యాండ్ డాక్యుమెంట్లు, సీక్రెట్ లాకర్ల పర్వం ఇక్కడా పునరావృతమైంది. ప్రాథమిక సమాచారం ప్రకారం సుమారు రూ.65 లక్షల నగదు, 2.5 కేజీల బంగారం, ఖరీదైన లగ్జరీ కార్లు, బినామీల పేరిట ఉన్న ఇళ్లు, స్థలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు వివిధ బ్యాంకు ఖాతాల వివరాలు, లాకర్ల కీలు, విదేశీ పెట్టుబడులకు సంబంధించిన కొన్ని అనుమానాస్పద డైరీలు, సేల్ డీడ్లను ఏసీబీ క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. రోడ్లు, భవనాల శాఖలో అత్యంత ఉన్నత పొజిషన్‌లో ఉన్న మోహన్ నాయక్‌పై గత కొంతకాలంగా కాంట్రాక్టర్ల నుండి భారీగా కమీషన్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. రాష్ట్రంలో జరిగే రహదారుల నిర్మాణం, ప్రభుత్వ భవనాల టెండర్ల కేటాయింపుల్లో నిబంధనలను పూర్తిగా పక్కనబెట్టి, కొన్ని నిర్దిష్ట ప్రైవేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ ఆయన ఈ అక్రమ సామ్రాజ్యాన్ని నిర్మించినట్లు తెలుస్తోంది. ప్రాజెక్టుల అప్రూవల్స్, కాంట్రాక్ట్ ఎగ్జిక్యూషన్లలో ఆయనకున్న అపరిమితమైన అధికారమే ఈ స్థాయి అవినీతికి మార్గం సుగమం చేసిందని దర్యాప్తులో ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఒక ప్రభుత్వ ఉన్నతాధికారి ఇంత పెద్ద ఎత్తున ప్రజాధనాన్ని లూటీ చేసి ఆస్తులు కూడబెట్టడం వెనుక ఎవరెవరి హస్తం ఉందనే కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది. పట్టుబడిన ఆస్తుల లెక్కలు, ల్యాండ్ డాక్యుమెంట్ల విలువలు మార్కెట్ రేటు ప్రకారం చూస్తే వందల కోట్లలోనే తేలే అవకాశం ఉండటంతో.. పూర్తి వివరాలను క్రోడీకరించి, సమగ్ర నివేదికను రూపొందించడానికి మరింత సమయం పడుతుందని ఏసీబీ ఉన్నతాధికారులు వెల్లడించారు.

# నేడు ఆదిలాబాద్‌కు డీజీపీ

- పలు ప్రారంభోత్సవాలు
- తోషం లో గ్రామ సభకు హాజరు



**ఆదిలాబాద్ మహా :** తెలంగాణ రాష్ట్ర డీజీపీ సివి ఆనంద్ బుధవారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 9:30 గంటలకు జిల్లా పోలీస్ అధికారులతో క్రైమ్ రివ్యూ సమావేశంలో పాల్గొంటారు. 11:30 గంటలకు ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ ఎంటి సెక్షన్ లో నూతనంగా హైడ్రాలిక్స్ ను, 11:40 కి పోలీస్ ఫ్యామిలీ క్వార్టర్స్ లో చిల్డ్రన్ పార్క్ ను ప్రారంభిస్తారు. 11:45 గంటలకు డిపిఓ కార్యాలయం ఎదురుగా ఉన్న ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ , అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు కలెక్టర్ చౌరస్తా లో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభిస్తారు. అనంతరం గుడిహత్నూర్ మండలం తోషం గ్రామాన్ని సందర్శిస్తారు. అక్కడ ప్రజా పాలనలో భాగంగా నిర్వహించే గ్రామసభ లో పాల్గొంటారు. అనంతరం తోషం గ్రామంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం లో పాల్గొంటారు. యువతకు హెల్మెట్స్, వాలీబాల్ కిట్లు పంపిణీ చేయడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో యువతకి లర్నింగ్ లైసెన్స్ అందజేస్తారు. వర్షాకాలం దృష్ట్యా జిల్లా విపత్తు నిర్వహణ కు సంబంధించిన నూతన పరికరాల అందజేస్తారు. ప్రమాదాలు జరిగిన సందర్భంలో అత్యవసర పరిస్థితుల్లో జరిపే సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆటో డ్రైవర్లకు ప్రథమ చికిత్స కిట్స్ అందజేస్తారు. మధ్యాహ్నం 1:30 గంటలకు ఆదిలాబాద్ హెడ్ క్వార్టర్స్ లో మీడియా సమావేశం లో పాల్గొంటారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

- రైతన్నకు అండగా రాష్ట్ర ప్రభుత్వం.
- ఇప్పటివరకు 75 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ.
- సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష.

**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో అన్నదాతల శ్రమకు తగిన గుర్తింపునిస్తూ, ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఏకంగా 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించి ప్రభుత్వం సరికొత్త రికార్డు సృష్టించిందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన తాజా సమీక్షా సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ధాన్యం సేకరణపై కీలక వివరాలను వెల్లడించారు.

**కేంద్రం ఆంక్షలున్నా వెనక్కి తగ్గని రాష్ట్ర సర్కారు**

ధాన్యం సేకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం పెట్టిన పరిమితులను సైతం లెక్కచేయకుండా రాష్ట్రప్రభుత్వం రైతుల పక్షాన నిలబడటం గమనార్హం. తెలంగాణ రాష్ట్రం నుంచి కేవలం యాభై రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తామని కేంద్రం స్పష్టం చేసినప్పటికీ, రైతులు నష్టపోకూడదన్న ఏకైక ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకుని అదనపు ధాన్యాన్ని కొనుగోలు చేసింది. రైతుల కష్టాన్ని దళారులు దోచుకోకుండా ఉండేందుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది వేల ఐదు వందల డెబ్బై ఐదు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, పకడ్బందీగా సేకరణ ప్రక్రియను పర్యవేక్షించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. మారుమూల గ్రామాల రైతులకు సైతం రవాణా ఇబ్బందులు లేకుండా ఈ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడ్డాయి.

ఇప్పటికే డెబ్బై ఐదు లక్షల మెట్రిక్ టన్నుల మార్కును చేరుకున్న పౌరసరఫరాల శాఖ, మిగిలిన ధాన్యాన్ని కూడా సేకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. రానున్న వారం రోజుల్లో అదనంగా మరో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి ప్రకటించారు. ధాన్యం విక్రయించిన రైతులకు ఏమాత్రం జాప్యం జరగకుండా వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేసేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిచిపోకుండా వెంటనే గోదాములకు, రైస్ మిల్లులకు తరలించేందుకు రవాణా వ్యవస్థను మరింత వేగవంతం చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి గింజ వరకూ కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఏ ఒక్క రైతూ దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చే దిశగా ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోందని ఈ సమీక్ష ద్వారా స్పష్టమవుతోంది.

## మీనాక్షి నామినేషన్ తిరస్కరణ వెనుక
# టీ కాంగ్రెస్ నేతల హస్తం

**బీజేపీ మంత్రి కైలాశ్ సంచలన వ్యాఖ్యలు**

**మహా :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మధ్యప్రదేశ్‌లో వేసిన రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ వ్యవహారంపై మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి కైలాష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం వెనుక కాంగ్రెస్ నాయకుల హస్తం ఉందంటూ మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి బాంబు పేల్చారు. తెలంగాణలో మీనాక్షిపై క్రిమినల్ కేసు నమోదైందని, ఆమె ఈ విషయాన్ని అఫిడవిట్‌లో మెన్షన్ చేయలేదని ఈసీకి బీజేపీ ఇచ్చిన ఫిర్యాదుతో ఆమె నామినేషన్‌ను తిరస్కరించారు. అయితే దీనిపై బీజేపీ మంత్రి కైలాష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మీనాక్షి నటరాజన్ మీద ఉన్న కేసు వివరాలను తెలంగాణ కాంగ్రెస్ నాయకులే తమకు అందించారని చెప్పారు. తెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని, అలాంటప్పుడు ఆమె కేసు వివరాలు మా దాకా ఎలా వస్తాయని కైలాశ్ ప్రశ్నించారు. తెలంగాణ నుంచే కేసు వివరాలు వచ్చాయన్నారు. కైలాశ్ వ్యాఖ్యలు బీజేపీ మాహామా.. నిజమా అనుదానిపె పారీవరాలు ఆరాతీసునాుయి.

# నేడు చెన్నూరు నియోజకవర్గానికి కార్మిక శాఖ మంత్రి రాక

**మందమర్రి, మహా :** నేడు చెన్నూరు నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేకానంద రానున్నారు. ఉదయం 10.30 నిమిషాలకు మందమర్రి ఏరియా సింగరేణి ఇల్లందు క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర యువతకు విదేశీ ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు తెలంగాణ ఓవర్సీస్ మాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జర్మనీ భాష శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1 గంటకు జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో బద్ది పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు భీమారం మండల కేంద్రంలో నేరాల నియంత్రణలో భాగంగా సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం చేయనున్నారు. తధానంతరం రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటలకు చెన్నూరు లోని (పాత వ్యవసాయ మార్కెట్ కార్యాలయం) నూతన బస్తీ దవాఖాన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని కాంగ్రెస్ మందమర్రి పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి వెల్లడించారు. చదువుకున్న యువతీ, యువకులకు ఈ శిక్షణ ఒక సువర్ణ అవకాశమని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## మా అక్కలు పెట్టిన వాతలతో..
# కొందరు ఫామ్ హౌజ్‌లో పడుకున్నారు



**హైదరాబాద్, మహా :** మహిళా శక్తి పథకం కింద 553 బస్సులు పంపిణీ చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బస్సులను సీఎం ప్రారంభించి ప్రసంగించారు. మహిళా సాధికారతకు తమ సర్కార్ మరో కీలక అడుగు వేసిందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం.. మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేస్తున్నామని ఉద్ఘాటించారు. దేశానికి తొలి మహిళా రాష్ట్రపతిని అందించింది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బీజేపీ అధ్యక్ష పదవిని ఒక్కసారైనా మహిళకు ఇచ్చారా? అని ప్రశ్నించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలోని తొలి ఐదేళ్లలో ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదవులు ఇచ్చామని ప్రస్తావించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. మహిళా సంఘాల్లో 67 లక్షల మంది ఆడబిడ్డలు ఉన్నారని తెలిపారు. ఆడబిడ్డలతో పెట్టుకుంటే అధికారంలో ఉంటారా? అని ప్రశ్నించారు. తమ అక్కలు పెట్టిన వాతలతోనే కొందరు ఫామ్‌హౌస్‌లో పండుకున్నారని విమర్శించారు. ఉచిత బస్సుతో స్కూళ్లలో ఆడపిల్లల డ్రాపౌట్స్ తగ్గాయని అన్నారు. ఉచిత బస్సు పథకం కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.

**ఆటోడ్రైవర్లను రెచ్చగొట్టారు..**

కడుపు నిండా విషం పెట్టుకుని ఉచిత బస్సు పథకం ఆపాలని కొంతమంది చూశారని, ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టి రోడ్డుపైకి పంపారని సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహించారు. 27 వేల స్కూళ్ల నిర్వహణ బాధ్యత కూడా ఆడబిడ్డలకు అప్పగించామని తెలిపారు. మిడ్ డే మీల్ పథకం సరుకులు కూడా మహిళలే సరఫరా చేస్తున్నారని వెల్లడించారు. పెట్రోల్ బంకుల నిర్వహణ అప్పగించడంతో లక్షలు సంపాదిస్తున్నారని చెప్పుకొచ్చారు. 8 వేల స్త్రీ శక్తి భవనాలు ఒకేసారి పూర్తిచేస్తామని అన్నారు. కార్పొరేట్ ఆఫీస్‌ల కంటే మిన్నగా స్త్రీ శక్తి భవనాలు ఉంటాయని వివరించారు. హైటెక్ సిటీ దగ్గర మహిళలకు రూ.1000 కోట్ల భూమి కేటాయించామని ప్రస్తావించారు. 106 స్టాల్స్‌తో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో మాల్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**కోటీశ్వరులుగా చేస్తాం**

కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మారుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దళారులు, దోపిడీదారులకు తమ ప్రభుత్వంలో చోటులేదని స్పష్టం చేశారు. 2034 వరకు ప్రజాప్రభుత్వం కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆడబిడ్డలకు అండగా ఉండే బాధ్యత తమదని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు చేసినా మహిళా సంఘాలను ఆదుకుంటున్నామని చెప్పుకొచ్చారు. రూ.60 వేల కోట్ల రుణాలతో ఆర్థికంగా నిలబెడుతున్నామని తెలిపారు. ఆడబిడ్డలు సంతోషంగా ఉండాలని మంచి చీరలు ఇస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన చీరలను ఎవరైనా కట్టుకున్నారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డల సంక్షేమానికి అన్నివేళలా కృషిచేస్తామని తెలిపారు. పంట మార్పిడి విషయంలో మహిళలు చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తదాతరులు పాల్గొన్నారు.



# దేశ ద్రోహులకు భారతదేశం ధర్మశాల కాదు

**యోగి ఆదిత్యనాథ్**

**లక్నో, మహా :** దేశ సంస్కృతి, సంప్రదాయాల పట్ల విశ్వాసం లేని వారికి భారతదేశం ఎంతమాత్రం ధర్మశాల కాదని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. లక్నోలో మంగొళవారంనాడు జరిగిన శ్రీరామకథా మహోత్సవం ముగింపు వేడుకలో ఆయన మాట్లాడుతూ, శ్రీరాముని ఆదర్శాలు యావద్దేశాన్ని ఏకం చేస్తున్నాయని చెప్పారు. 'భారతదేశం ఎంతమాత్రం ధర్మశాల కాదు. దేశ సంస్కృతి, వారసత్వం, విలువలను గౌరవించే వాళ్లు మాత్రమే ఇక్కడ గౌరవప్రదంగా జీవించవచ్చు. భారతదేశ స్ఫూర్తి, సంప్రదాయాలను అంగీకరించని వాళ్లకి ఇక్కడ స్థానం లేదు' అని యోగి ఆదిత్యనాథ్ అన్నారు. రామాయణ కాలానికి, నవీన భారతానికి మధ్య సారూప్యాన్ని వివరిస్తూ, దుష్టశక్తులు అధికారంలో ఉన్నప్పుడల్లా రాక్షసరాజు రావణాసురిడి కాలంలో ఏవిధంగా దుష్టశిక్షణ జరిగిందో అదే పునరావృతమవుతుందని అన్నారు. దేశంలోని జనాభా మార్పు కోసం జరుగుతున్న కుట్రలో భాగమే 'లవ్ జిహాద్' అని యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. రామాయణ కాలంలో కూడా ఖాళీగా ఉన్న



భూములను మారీచుడు, ఖరదూషణాది రాక్షసులు దురాక్రమణ చేసేవారని, ల్యాండ్ జిహాద్‌కు పాల్పడేవారని అన్నారు. ప్రతి యుగంలోనే దుష్టశక్తులు ఉంటాయని, అయితే సత్యం, మతం పరిరక్షణకు శ్రీరాముడు ఏవిధంగా పాటుపడ్డారో అందరూ తెలుసుకుని కర్తవ్యబద్ధులుకావాలని, అంతా ఐక్యంగా నిలవాలని అన్నారు.

# జగన్ బాటలో విజయ్

**దిశ తరహాలో సింగప్పెన్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు**




చెన్నై, మహా : తమిళనాడు సీఎంగా బాధ్యతలు చేపట్టిన నెల రోజులకు విజయ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మహిళల రక్షణ కోసం సింగప్పెన్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. గతంలో వైఎస్ జగన్ మహిళలకోసం తీసుకొచ్చిన దిశ చట్టం, పోలీస్ స్టేషన్ల తరహాలో మరింత ఆధునికంగా ఈ నూతన వ్యవస్థకు విజయ్ శ్రీకారం చుట్టారు. తమిళనాడులో శాంతి భద్రతలపై తీవ్ర చర్చ జరుగుతున్న వేళ.. మహిళలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా సీఎం విజయ్ కీలక ముందడుగు వేశారు. సెంగప్పెన్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. తమిళనాడు సీఎంగా ప్రమాణం చేసిన సరిగ్గా నెల రోజులకు విజయ్ ఈ స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌ను ప్రారంభించడం విశేషం. స్త్రీలు, బాలికల భద్రత కోసం ఈ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ విభాగం పని చేస్తుంది. సింగప్పెన్ అంటే తమిళంలో సింహం లాంటి అమ్మాయి అని అర్థం. ఈ టాస్క్‌ఫోర్స్ విభాగంలో కానిస్టేబుల్ నుంచి ఐజీ స్థాయి వరకు అందరూ మహిళా పోలీసులే ఉంటారు. ఈ విభాగంలో పని చేసే వారికి మార్షల్ ఆర్ట్స్‌తోపాటు ఆయుధాల వినియోగం, బైక్ నడపడంపై శిక్షణ ఇస్తారు. మహిళలపై వేధింపులు జరిగే కాలేజీలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు లాంటి రద్దీ ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా నేరాలు జరగకుండా ఈ టాస్క్‌ఫోర్స్ చూస్తుంది. ప్రత్యేకమైన యూనిఫామ్‌లో సింగప్పెన్ మహిళా పోలీసులు బైకులపై రోడ్ల మీద తిరుగుతుంటారు. దీని వల్ల ఆకతాయిలు భయపడతారు. మహిళలు స్వేచ్ఛగా సంచరించడానికి అవకాశం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో వీరు మఫ్టీలో సాధారణ మహిళల్లా తిరుగుతూ ఆకతాయిల ఆట కట్టిస్తారు. ఈ టాస్క్‌ఫోర్స్‌లో పని చేసే వారికి బాడీ కెమెరాలు, జీపీఎస్ ట్రాకింగ్ వాహనాలను అందిస్తారు. మహిళా హెల్ప్ లైన్ నంబర్లు లేదా అత్యవసర కాల్ నంబర్‌కు వచ్చే కాల్స్‌ను ఈ టాస్కోఫోర్స్ కంట్రోల్ రూమ్ నిరంతరం పర్యవేక్షిస్తుంది. సింగప్పెన్ టాస్క్‌ఫోర్స్‌ను ప్రారంభించిన సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. 'ఈ టాస్క్‌ఫోర్స్ నా హృదయానికి ఎంతో దగ్గరగా ఉంటుంది. తమిళనాడులోని ప్రతి కుటుంబాన్ని రక్షించాలనే ప్రభుత్వ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. మహిళల రక్షణకు, మన కుటుంబాల భద్రతకు కట్టుబడి ఉన్నాం. ఇది కేవలం ఎన్నికల హామీ కాదు.. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే సింగప్పెన్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌ను ప్రారంభించడం ద్వారా కీలక ముందడుగు వేశాం. డ్రగ్స్ నిర్మూలన, మహిళల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ అనే మూడు అంశాలపై మా ప్రభుత్వం దృష్టి సారిస్తుంది. తమిళనాడును పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చాలి. గతాన్ని తవ్వుకుంటూ కూర్చోవాలని మేం అనుకోవడం లేదు. సురక్షిత భవిష్యత్తును అందించడంపైనే మా ఫోకస్ ఉంది. మహిళలపై నేరాలను ఏమాత్రం సహించబోం. నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూస్తాం. ఆ శిక్షలు చూశాక, నేరాలు చేయాలంటే ఇతరులు భయపడేలా చేస్తాం' అని విజయ్ వ్యాఖ్యానించారు.

## పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లో నిరసనలు

**- అల్లర్లలో 30 మందికిపైగా మృతి**

**మహా :** పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ మరోసారి నెత్తురోడింది. స్థానిక అవామీ యాక్షన్ కమిటీ జాక్ పై నిషేధానికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్న పౌరులపై పాక్ సైన్యం మంగళవారం కాల్పులు జరిపింది. దీనితో అల్లర్లు చెలరేగాయి. ఈ అల్లర్లలో పలువురు భద్రతాసిబ్బంది సహా మొత్తం 30 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని, 200 మంది వరకు గాయాల పాలు అయ్యారని పాక్ ప్రభుత్వం తెలిపింది. అయితే మృతుల సంఖ్య చాలా ఎక్కువగా ఉందని, పాక్ ప్రభుత్వం కావాలనే వివరాలను బయటకు రానివ్వడం లేదని జాక్ తో పాటు స్థానికులు ఆరోపిస్తున్నారు.



# సాదాబైనామా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్, మహా :** గత ప్రభుత్వ ధరణి లోపాల వల్ల రాష్ట్రంలో నిలిచిపోయిన సాదాబైనామా భూ సమస్యలకు తమ ప్రజా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మంలోని ఎస్.ఆర్. కన్వెన్షన్ హాల్‌లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం సాదాబైనామా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ వాటిని ధరణి చట్టంలో పొందుపరచకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే 'భూ భారతి' చట్టంలో సాదాబైనామాను చేర్చి, హైకోర్టులో ఉన్న కేసును పరిష్కరించి రైతులకు ఊరట కల్పించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తులలో ఇప్పటికే 5.5 లక్షలకు నోటీసులు జారీ చేసినట్లు, మిగిలిన వాటికి మరో 15 రోజుల్లో నోటీసులు అందజేస్తామని మంత్రి చెప్పారు. 30 రోజుల గడువు ముగిసిన వెంటనే అర్హులైన వారికి పూర్తి పట్టాదారు హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు కలిసికట్టుగా పని చేయాలి

**భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి జూన్ 9 మహా**

సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ చేరేలా జిల్లా అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పలువురు ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు ఎంపీ చామల కిరణ్ రెడ్డి గారికి వివిధ శాఖల అధికారులు నివేదికలు వారి పనితీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు . ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నందున సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరాలని, అధికారులు పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు పెద్ద ఎత్తున ప్రచారం చేసి అవగాహన కల్పించి ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఆయా శాఖల్లో అభివృద్ధి పనులకు మంజూరైన నిధులు సద్వినియోగం అయ్యేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలనిఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్స్ శ్రీవాణి, వైస్ చైర్మన్ మంజుల, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబు రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో భారీ వర్షానికి ఇద్దరు బలి

**. కరెంట్ తీగలు తెగిపడి..**

**హైదరాబాద్, మహా :** హైదరాబాద్ లో మంగళవారం సాయంత్రం భారీ వర్షం నమోదైంది. ఈ వర్షానికి నగరంలోని అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఈదురుగాలులకు చెట్లు విరిగి పడటంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నాలెడ్జ్ సిటీ నుంచి 11 కిలోమీటర్ల గమ్యం చేరుకోవడానికి ఏకంగా గంటన్నరకు పైగా గూగుల్ మ్యాప్ లో చూపించడంతో వాహనదారులు కంగు తిన్నారు. ఇక కూకట్ పల్లి, కేపీహెచ్ బీ కాలనీ, మియాపూర్, హైటెక్ సిటీ, చందానగర్, ముషీరాబాద్, లక్డీకాపూల్, సరూర్‌నగర్, కోఠి, అబిడ్స్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, బాగ్ లింగంపల్లి, రామ్ నగర్ సహా అనేక ప్రాంతాల్లో భారీ వర్షం నమోదైంది. ప్రజలు వర్షంలోనే తడుస్తూ తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షానికి ఇద్దరు యువకులు బలయ్యారు. పాతబస్తీలోని బండ్లగూడలో జాఫర్(25), అబూ(16) అనే ఇద్దరు యువకులు అప్పుడే ఆటో దిగి నీటిలో అడుగుపెట్టిన వెంటనే విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందారు. వర్షం కారణంగా అప్పటికే కరెంట్ తీగలు తెగిపడి నీటిలో పడినట్లు తెలుస్తోంది. ముందస్తు జాగ్రత్తలు లేకపోవడం వల్లే ఈ ఘోరం జరిగిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తున్నారు. మరోవైపు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. మరోవైపు ఛత్తా బజార్ లో రోడ్డుపై కమాన్ కూలింది. ఆ సమయంలో రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం, ఆస్తినష్టం తప్పింది.

# పేదల సంక్షేమం కోసమే ప్రభుత్వం కట్టుబడి ఉంది

**దమ్మపేట ,మహా :** పేదల సంక్షేమం ,ప్రభుత్వ అభివృద్ధి రెండు కళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. దమ్మపేట మండలంలో మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత ఆదివాసీ కొండరెడ్డి గిరిజన గ్రామాలైన పూసుగూడెం, కట్కూరు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులతో మాట్లాడారు. కట్కూరు గ్రామంలో అందరికీ ఇళ్లు రాలేదని గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకురాగా, రెండో విడతలో అందరికీ ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు సూచించారు. పూసుగూడెం గ్రామస్తులు వినతులు అందించగా, స్పందించిన మంత్రి సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, పోడు రైతుల సమస్యలపై రెవెన్యూ, అటవీ శాఖలతో జాయింట్ సర్వే నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. అలాగే పూసుగూడెం రహదారి పనులు వేగవంతం చేయాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. అనంతరం పట్వారిగూడెం నుంచి పాకలగూడెం వరకు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రైతు వేదికలో రాచూరుపల్లి, మల్లారం, లచ్చాపురం గ్రామాలకు చెందిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు అర్హత పత్రాలు అందజేశారు.



ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. ఆ ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 1.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లతో పాటు హైదరాబాద్ నగరానికి ప్రత్యేకంగా లక్ష ఇళ్లు కేటాయించినట్లు చెప్పారు. రైతు భరోసా, రుణమాఫీ అమలు చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు.

# కాంగ్రెస్ టిఆర్ఎస్ ప్రజలను మోసగిస్తున్నారు...

**రామచంద్రరావు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు**

**యాదాద్రి భువనగిరి జూన్ 9 మహా** అవినీతి అక్రమాలలో కాంగ్రెస్, బిఆర్ఎస్ లు పరస్పరం సహకరించుకుంటూ నాటి నుంచి నేటి వరకు ప్రజలను మోసగిస్తున్నారని, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ధ్వజమెత్తారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఊభువనగిరిథ్ మండలం సురేంద్రపురి వాసవి నిత్య అన్నదాన సత్రంలో బిజెపి రాష్ట్ర కార్యకర్తల శిక్షణ తరగతులలో భాగంగా మంగళవారం జిల్లా పార్టీ అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ ల తో కలిసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలోని ఇటలీ సోనియా కుటుంబానికి ఏటీఎం గా మారిందని విమర్శించారు. దేశానికి కాంగ్రెస్ పార్టీ కుటుంబం పాలన మాత్రమే సాగాల అని దుయ్యబట్టారు.దేశం కోసం ప్రాణాలు అర్పించే పార్టీ బిజెపి అని, ఓ బి సి నాయకుడు నరేంద్ర మోడీ ప్రధానిగా దేశం అన్ని రంగాలలో ముందుకు సాగుతుంటే జీర్ణించుకోని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నారు అన్నారు . తెలంగాణ రాష్ట్రం కోసం 13 లక్షల కోట్ల రూపాయలతో అనేక ప్రాజెక్టులు కంపెనీలు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు కార్యక్రమాలు జరుగుతున్నప్ప



టికీ రాష్ట్ర నాయకులకు కళ్ళు కనపడటం లేదా అని మండిపడ్డారు. బిజెపి ఎంపీ, ఎమ్మెల్యేలు,నాయకులపై అవాక్కులు చివాకులు పేలుతే సహించేలేదని, రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల అమలులో పూర్తి విఫలమై రైతాంగానికి ఇవ్వవలసినది ఏవి ఇవ్వకుండా బిజెపి పై లేనిపోనివి కల్పించి మాట్లాడితే, ఇతర రైతాంగ హామీలు అమలు చేయని కాంగ్రెస్ నాయకులు రోడ్డు ఎక్కే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. త్రిబుల్ ఆర్ కు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని, జిహెచ్ఎంసి ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ మెట్రో విషయంలో తప్పుడు ప్రచారం చేస్తూ తగదన్నారు. మెట్రో విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అన్ని విషయాల్లో సహకరిస్తున్నట్లు చెప్పారు.

## తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బీర్ల అయిలయ్య దంపతులు

**యాదాద్రి భువనగిరి జూన్ 9 మహా :** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మంగళవారం కుటుంబ సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు చేశారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ...రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు.ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని ప్రత్యేకంగా మొక్కులు చెల్లించుకున్నట్లు పేర్కొన్నారు.అలాగే ప్రజా సేవలో మరింత నిబద్ధతతో పనిచేసేలా స్వామి వారి ఆశీస్సులు కోరుకున్నట్లు తెలిపారు.

# అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**భద్రాద్రి బ్యూరో, మహా:**పేదల సంక్షేమం అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్‌లతో కలిసి అశ్వారావుపేట నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సన్నబియ్యం కొత్త రేషన్ కార్డులు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కేవలం తొమ్మిది నెలల్లోనే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల వ్యయంతో రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేసినట్లు తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గానికి ప్రత్యేకంగా 4,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. కుల మత పార్టీ భేదాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని రెండో విడతలో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని ప్రతి అర్హుడికి ఇల్లు అందే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలను ఆపకుండా కొనసాగిస్తున్నామని మంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టామని 99 పాఠశాలల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ అభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరు చేశామని అవసరమైతే మరిన్ని నిధులు కూడా కేటాయిస్తామని చెప్పారు.మారుమూల గిరిజన ప్రాంతాలైన పూసుకుంటలో కొండ రెడ్లు గుత్తి కోయలు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించడం ద్వారా పేదల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. అశ్వారావుపేటలో 100 పడకల ఆసుపత్రి నర్సింగ్ కళాశాల ఏటీ సి కళాశాలలను మంజూరు చేసినట్లు తెలిపారు. పట్టణంలో స్థల సమస్య ఉన్నప్పటికీ ఐదు ఎకరాల్లో గ్రౌండ్ ప్లస్ త్రీ విధానంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి స్థలం లేని పేదలకు అందజేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందించడం జరిగిందన్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు గ్రామీణ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించనున్నాయని తెలిపారు. అత్యాధునిక తరగతి గదులు హాస్టళ్లు క్రీడా ప్రాంగణాలు లైబ్రరీలు ఇతర సౌకర్యాలతో ఈ పాఠశాలలు నిర్మించబడుతున్నాయని చెప్పారు. ఈ పాఠశాలలు అందుబాటులోకి వస్తే ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు.అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాటకు మడమ తిప్పకుండ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. 129 ఎకరాల్లో కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. దొంతికుంట చెరువు ఆధునికీకరణకు రూ.5.70 కోట్లతో పనులు చేపడుతున్నామని పూసుకుంట వంటి గిరిజన ప్రాంతాల్లో 100 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్నామని తెలిపారు. విశాలమైన తరగతి గదులు ఆధునిక ప్రయోగశాలలు డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు క్రీడా ప్రాంగణాలు హాస్టల్ వసతులు కిచెన్ డైనింగ్ హాల్ లైబ్రరీ వంటి అన్ని సౌకర్యాలతో పాఠశాల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. గ్రామీణ గిరిజన ప్రాంతాల విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అన్ని శాఖల సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక విద్యాసంస్థ అశ్వారావుపేట నియోజకవర్గ విద్యారంగ అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, అశ్వరావుపేట మునిసిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, ఆత్మ కమిటీ చైర్మన్, ప్రజాప్రతినిధులు, నిర్మాణ శాఖ పి డి సావేరామ్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.





## బాక్సాఫీస్ వద్ద పెద్ది దూకుడు.. 5 రోజుల్లోనే రూ. 315 కోట్లు!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథా నాయకుడిగా నటించిన మోస్ట్ అవేటెడ్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. సుకుమార్ రైటింగ్స్, జియో స్టూడియోస్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రానికి బుచ్చిబాబు సన దర్శకత్వం వహించారు. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం, మొదటి ఆట నుండే బ్లాక్‌బస్టర్ టాక్‌ను సొంతం చేసుకుని రికార్డు స్థాయి వసూళ్లతో దూసుకుపోతోంది. బాక్సాఫీస్ వద్ద ఛాంపియన్‌గా నిలిచిన 'పెద్ది' చిత్రం కేవలం 5 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 315 కోట్లకు పైగా అద్భుతమైన గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త రికార్డులను సృష్టించింది. రామ్ చరణ్ కెరీర్‌లోనే అత్యంత వేగంగా రూ. 300 కోట్ల క్లబ్‌లో చేరిన సోలో చిత్రంగా 'పెద్ది' సరికొత్త చరిత్ర లిఖించింది. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ కథా నాయకిగా నటించగా, కన్నడ స్టార్ హీరో శివ రాజ్‌కుమార్ ఒక కీలక పాత్రలో మెరిశారు. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన అద్భుతమైన సంగీతం మరియు రత్నవేలు సినిమాటోగ్రఫీ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. చిత్రంలో బొమన్ ఇరానీ, జగపతి బాబు, దివ్యేందు వంటి దిగ్గజ నటులు ముఖ్య పాత్రలు పోషించారు.




## ఏడేళ్లుగా బాలీవుడ్‌లో సినిమా లేదు..
### అయినా టాప్ హీరోయిన్‌గా ప్రియాంక రికార్డు

భారతీయ సినీ పరిశ్రమలో స్టార్‌డమ్‌కు కొత్త నిర్వచనం చెబుతున్న పేరు ప్రియాంక చోప్రా. గత ఏడేళ్లుగా బాలీవుడ్‌లో ఒక్క సినిమా కూడా విడుదల కాకపోయినా, ప్రపంచవ్యాప్తంగా తన బ్రాండ్ విలువను నిలబెట్టుకుంటూ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది . తాజాగా విడుదలైన ఫార్చ్యూన్ ఇండియా-ఇంటర్‌బ్రాండ్ 'మోస్ట్ వాల్యూబుల్ సెలబ్రిటీస్' జాబితాలో ప్రియాంక చోప్రా మూడో స్థానంలో నిలిచి మరోసారి తన గ్లోబల్ క్రేజ్‌ను చాటుకుంది.ఈ ప్రతిష్టాత్మక జాబితాలో భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ తొలి స్థానాన్ని దక్కించుకోగా, బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ రెండో స్థానంలో నిలిచారు. వీరి తర్వాత మూడో స్థానాన్ని దక్కించుకుంది ప్రియాంక చోప్రా. టాప్3లో చోటు దక్కించుకున్న ఏకైక మహిళా సెలబ్రిటీగా ప్రత్యేక గుర్తింపు పొందింది.ప్రియాంక చోప్రా చివరిసారిగా బాలీవుడ్‌లో నటించిన చిత్రం 'ది స్కై ఈజ్ పింక్'. ఈ సినిమా 2019లో విడుదలైంది. ఆ తర్వాత ఆమె పూర్తిగా అంతర్జాతీయ ప్రాజెక్టులపై దృష్టి పెట్టారు. అయినప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమాన వర్గం, ప్రముఖ బ్రాండ్లతో ఉన్న అనుబంధం, సోషల్ మీడియా ప్రభావం కారణంగా ఆమె బ్రాండ్ విలువ ఏమాత్రం తగ్గలేదని తాజా అధ్యయనం స్పష్టం చేసింది. జాబితాలో నాలుగో స్థానంలో భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని నిలవగా, ఐదో స్థానంలో రణ్‌వీర్ సింగ్, ఆరవ స్థానంలో అక్షయ్ కుమార్, ఏడో స్థానంలో అమితాబ్ బచ్చన్, ఎనిమిదో స్థానంలో సచిన్ టెండూల్కర్, తొమ్మిదో స్థానంలో ఆలియా భట్ చోటు దక్కించుకున్నారు. తెలుగు సినీ పరిశ్రమ నుంచి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పదో స్థానంలో నిలిచి టాలీవుడ్ సత్తాను మరోసారి నిరూపించారు.ఈ ర్యాంకింగ్స్‌ను కేవలం సంపాదన లేదా సోషల్ మీడియా ఫాలోవర్ల ఆధారంగా నిర్ణయించలేదు. సెలబ్రిటీల మార్కెట్ ప్రభావం, ప్రజల్లో ఉన్న నమ్మకం, బ్రాండ్ ఎంగేజ్‌మెంట్, సామాజిక బాధ్యత, వ్యక్తిగత ఇమేజ్, డిజిటల్ ప్రభావం వంటి అనేక అంశాలను విశ్లేషించి ఈ జాబితాను రూపొందించారు. సెలబ్రిటీ వ్యక్తిత్వాన్ని ఒక ఆర్థిక ఆస్తిగా పరిగణించి ఈ విలువలను అంచనా వేశారు. మిస్ వరల్డ్ 2000 టైటిల్ గెలుచుకున్న తర్వాత సినీ రంగంలోకి అడుగు పెట్టిన ప్రియాంక చోప్రా, 'ఐత్రాజ్', 'ఫ్యాషన్', 'డాన్', 'క్రిష్', 'మేరీ కోమ్', 'బర్ఫీ', 'బాజీరావ్ మస్తానీ' వంటి చిత్రాలతో అగ్ర నటిగా ఎదిగారు. 'ఫ్యాషన్' చిత్రానికిగాను జాతీయ ఉత్తమ నటి అవార్డును కూడా అందుకున్నారు. కాగా, ప్రియాంక చోప్రా త్వరలోనే తెలుగు ప్రేక్షకులను కూడా అలరించనున్నారు. దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న మహేష్ బాబు ప్రతిష్టాత్మక అడ్వెంచర్ ప్రాజెక్ట్‌లో ఆమె కీలక పాత్ర పోషిస్తుంది.

## పెద్దిపై అల్లు అర్జున్ ప్రశంసల జల్లు..
### రామ్ చరణ్ నటనకు ఫిదా, బుచ్చిబాబుకు ప్రత్యేక అభినందనలు!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన తాజా చిత్రం 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతున్న వేళ, ఈ సినిమాపై ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ స్పందించడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. సినిమా చూసిన అనంతరం సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్న అల్లు అర్జున్, రామ్ చరణ్ నటనతో పాటు చిత్ర బృందం పనితీరుపై ప్రశంసల వర్షం కురిపించారు.'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించిన అల్లు అర్జున్, "నిన్న రాత్రి 'పెద్ది' సినిమా చూశాను. రామ్ చరణ్ అద్భుతమైన నటన కనబరిచాడు. ముఖ్యంగా ఆయన బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ అసాధారణంగా ఉంది. పాత్రలో పూర్తిగా లీనమైరా అండ్ పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. డ్యాన్స్ మూమెంట్స్ కూడా ఎంతో గ్రేస్‌ఫుల్‌గా ఉన్నాయి. ప్రతి అంశంలోనూ చరణ్ తన ప్రతిభను నిరూపించాడు. అతడిని చూస్తే నిజంగా గర్వంగా అనిపించింది. ఈ ప్రశంసలకు పూర్తిగా అర్హుడు" అంటూ కొనియాడారు.

రామ్ చరణ్‌తో పాటు సినిమాలో కీలక పాత్ర పోషించిన జగపతి బాబు నటనను కూడా అల్లు అర్జున్ ప్రత్యేకంగా ప్రశంసించారు. జగపతి బాబు గారు, ఇతర నటీనటులు కూడా తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. హీరోయిన్ జాన్వీ కపూర్‌కి కూడా అభినందనలు. సినిమాలో పనిచేసిన సాంకేతిక నిపుణులు, నిర్మాతలు అందరికీ శుభాకాంక్షలు అని పేర్కొన్నారు. అంతేకాకుండా దర్శకుడు బుచ్చిబాబు సానాపై కూడా ప్రశంసలు కురిపించారు. రామ్ చరణ్‌ను మరో స్థాయికి తీసుకెళ్లిన బుచ్చిబాబు సానాకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ విజయానికి కారణమైన మొత్తం టీమ్‌కు హృదయపూర్వక అభినందనలు అంటూ తన ట్వీట్‌ను ముగించారు.

ఇటీవల 'పెద్ది' విడుదలకు ముందు థియేటర్ల అద్దె విధానం, రెవెన్యూ షేరింగ్ అంశాలపై చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. అలాంటి సమయంలో పరిశ్రమలోని పలువురు నిర్మాతలు ఈ సినిమాకు మద్దతు ప్రకటించినప్పటికీ, విడుదల అనంతరం స్టార్ హీరోల నుంచి పెద్దగా స్పందనలు రాలేదు. ఈ నేపథ్యంలో 'పెద్ది'పై బహిరంగంగా స్పందించి ప్రశంసించిన తొలి అగ్ర హీరోగా అల్లు అర్జున్ నిలవడం విశేషంగా మారింది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన 'పెద్ది'లో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించగా, జగపతి బాబు, శివరాజ్‌కుమార్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. గ్రామీణ నేపథ్యంలో సామాజిక సందేశంతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణను అందుకుంటోంది.

## ఇండియాలో నోలన్ 'ది ఒడిస్సీ' మేనియా!






ప్రముఖ హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ది ఒడిస్సీ' అడ్వాన్స్ బుకింగ్స్ ఇండియాలో రికార్డు స్థాయి ధరలతో ప్రారంభమయ్యింది. జూన్ 8న దేశవ్యాప్తంగా ఐమాక్స్ షోల కోసం బుకింగ్స్ ఓపెన్ చేయగా, ఈ సినిమా టికెట్ల ధరలు చూసి సినీ ప్రియులు షాక్‌కు గురవుతున్నారు. ముంబై, పూణే వంటి మెట్రో నగరాల్లో ప్రీమియం సీట్ల ధరలు రూ. 3,000 వరకు ఉండగా, ముంబైలో కొన్ని లేట్ నైట్ షోల టికెట్ ధర ఏకంగా రూ. 3,300కు చేరింది. భారతదేశంలో ప్రస్తుతం విక్రయించబడుతున్న అత్యంత ఖరీదైన సినిమా టికెట్లలో ఇవి ఒకటిగా నిలిచాయి. అయితే ఈ భారీ ధరలు నోలన్ క్రేజ్‌ను ఏమాత్రం తగ్గించలేకపోయాయి. టికెట్ల ధరలు అంత ఎక్కువగా ఉన్నప్పటికీ, బుకింగ్స్ ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే పలు షోలు పూర్తిగా అమ్ముడైపోయాయి. కాగా, నగరాల వారీగా టికెట్ ధరలలో ఉన్న భారీ వ్యత్యాసం ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. ఒకే సినిమా అనుభవానికి నగరాన్ని బట్టి, షో టైమింగ్‌ను బట్టి ఇంత తేడా ఎందుకు ఉందంటూ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, ఈ సినిమాను పూర్తిగా ఐమాక్స్ కెమెరాలతో చిత్రీకరించినప్పటికీ, భారతదేశంలోని చాలా థియేటర్లలో నోలన్ సినిమాలకు ప్రత్యేకమైన 'ఐమాక్స్ 70ఎమ్ఎమ్' (IMAX 70mm) ఫార్మాట్‌లో ప్రదర్శించే సాంకేతికత లేదనే విషయాన్ని కూడా కొందరు గుర్తు చేస్తున్నారు.మరోవైపు ఈ అడ్వాన్స్ బుకింగ్స్ ట్రెండ్‌పై ఎక్స్‌లో అభిమానులు భారీగా స్పందిస్తున్నారు. పూణే ఐమాక్స్‌లో రూ. 3,000 ధర పలకడం భారతదేశంలోనే అత్యధిక టికెట్ ధర అని, భారత్‌లో క్రిస్టోఫర్ నోలన్ ఒక బ్రాండ్ అని ఒకరు పోస్ట్ చేయగా, సినిమా ప్రమోషన్ల కోసం దర్శకుడు కానీ, నటీనటులు కానీ ఇండియాకు రాకపోయినా కేవలం నోలన్ అనే పేరుతోనే నిమిషాల్లో టికెట్లు అమ్ముడైపోవడం ఆయన లెగసీకి నిదర్శనమని మరొకరు పేర్కొన్నారు. ఆస్కార్ అవార్డు గ్రహీత క్రిస్టోఫర్ నోలన్ రాసి, దర్శకత్వం వహించిన 'ది ఒడిస్సీ' చిత్రం హోమర్ రాసిన పురాణ గాథ ఆధారంగా రూపొందింది. ట్రాయ్ పతనం తర్వాత ఇథాకా రాజు ఒడిస్సియస్ తన స్వగృహానికి చేరుకోవడానికి చేసిన ప్రమాదకరమైన ప్రయాణం నేపథ్యంలో ఈ సినిమా సాగుతుంది. ఇందులో ఒడిస్సియస్‌గా మాట్ డామన్, టెలిమాకస్‌గా టామ్ హాలండ్, పెనెలోప్‌గా అన్నే హాత్వే నటిస్తున్నారు.




## 'డీజే టిల్లు' దర్శకుడి కొత్త చిత్రం..
## ఆకట్టుకుంటున్న అనుమానపక్షి టీజర్!

'డీజే టిల్లు' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిన దర్శకుడు విమల్ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సరికొత్త చిత్రం 'అనుమానపక్షి'. 'ఎ సైక్ ఖాస్టిక్ కామెడీ' (AnumanaPakshi - A Psych Chaotic Comedy) అనేది ఉపశీర్షిక. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న జూలై 10న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రంలో రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ప్రిన్స్ సిసిల్, అనన్య, చరిత్, బ్రహ్మాజీ, రాశి, అజయ్, మస్త్ అలీ (సలీం ఫేకు) వంటి భారీ తారాగణం కీలక పాత్రల్లో మెరవనున్నారు. దర్శకుడు విమల్ కృష్ణ తన మార్క్ కామెడీ నరేషన్‌తో ఈ కథను ఎంతో క్రేజీగా మలిచినట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. టీజర్‌లో హీరో ప్రతి విషయాన్ని భూతద్దంలో చూస్తూ అనుమానం పెంచుకుని దానివలన ఎదురైన పరిణామాలు ఏంటి అనేది సినిమా కథ అని తెలుస్తుంది. ఇక ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక, మేఘా చిలక, స్నేహ రాజేష్ జగ్తియాని, విహాన్ దాండ్, శ్రీచరణ్ మర్నేని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించగా, భరత్ లక్ష్మిపతి కోప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. డీజే టిల్లు లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత విమల్ కృష్ణ నుండి వస్తున్న సినిమా కావడంతో, జూలై 10న విడుదల కాబోతున్న 'అనుమానపక్షి' బాక్సాఫీస్ వద్ద మరో పెద్ద సక్సెస్ అందుకోవడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అనుకుంటున్నాయి.

## నిత్యా మీనన్ కొత్త సినిమా..
## అడ్వాన్స్ తక్కువే.. లాభాల్లో వాటా!



దక్షిణాది నటీమణుల్లో నటి నిత్యామీనన్ ప్రత్యేకమనే చెప్పాలి. చాలా ముక్కుసూటి మనిషి. మనసులో అనిపించింది చెప్పే భామ. పాత్రల్లో జీవించే నటీమణి. కాస్త బొద్దుగా ఉన్నా, దాన్నే అలంకారంగా భావించే బ్యూటీ. కథా పాత్రలు నచ్చితేనే నటించడానికి అంగీకరించే నటి. విమర్శలను అస్సలు పట్టించుకోని సంచలన నటి. సెలెక్టివ్ చేసే నిత్యామీనన్ ఇటీవల తమిళంలో నటించిన తలైవన్ తలైవి చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఆ తరువాత మరో చిత్రం కమిట్ కానీ ఈమెను తాజాగా ఒక కథ తెగ నచ్చేసిందట. దీంతో ఆ చిత్రంలో నటించడానికి పచ్చజెండా ఊపేసినట్లు తాజా సమాచారం. అవును ఇంతకు ముందు యామిరుక్క భయమే, కాట్టేరి, కవల్ వేండామ్ వంటి చిత్రాలను తెరకెక్కించిన డీకే తాజాగా తన కొత్త చిత్రానికి సన్నాహాలు చేస్తున్నారు. ఉమెన్ సెంట్రిక్ కథాంశంతో రూపొందిస్తున్న ఈ చిత్రంలో నటి నిత్యామీనన్ ప్రధాన పాత్రను పోషించనున్నారు. ఈమెకు దర్శకుడు కథ చెప్పగానే తెగ నచ్చేసిందనీ దీంతో ఆమె వెంటనే నటించడానికి అంగీకరించినట్లు సమాచారం. విశేషం ఏమిటంటే ఈ చిత్రంలో నటించడానికి చిన్న మొత్తాన్నే అడ్వాన్స్‌గా తీసుకున్నారని, మిగిలింది చిత్రానికి వచ్చే లాభాల్లో షేర్‌ను తీసుకోవడానికి నిత్యామీనన్ అంగీకరించినట్లు సమాచారం. చాలాకాలంగా నిర్మాతలు కోరుకుంటోంది ఇదే కావడంతో.. ఈ విషయంలో పలువురికి నిత్య మీనన్ మార్గదర్శిగా నిలుస్తారని చెప్పవచ్చు. కాగా ఈమె నటించనున్న తాజా చిత్రానికి సంబంధించి న పూర్తి వివరాలు త్వరలోనే అధికారికంగా, వెల్లడించే అయ్యే అవకాశం ఉంది.

EDITOR, PRINTER,PUBLISHER AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, PRINTED AT 19-12-458, BAIRAGIPATTEDA, TIRUPATHI - 517501, A.P., REGD NO : APTEL/2014/58382. PH NO : 6300992296, Email : mahapathrika2003@gmail.com. PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. Corporate Office : 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana, IN - 500034